విశాలాంధ్ర

అనకాపల్లి

ఆదివారం, 16, నవంబర్ 2025

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-కశింకోట: మండలంలోని తాళ్లపాలెం గ్రంథాలయంలో, గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజున శనివారం పుస్తక ప్రదర్శన డాక్టర్ గల్లా రాజు ప్రారంభించారు . పుస్తక ప్రదర్శనలో పోటీ పరీక్షకు సంబంధించిన పుస్తకాలు, కథలు, పిల్లల సాహిత్యాలు, మతములు, దేశనాయకుల చరిత్రలు, ఇంగ్లీష్ సాహిత్యాలు, కరెంట్ అఫ్ఫైర్స్, కళలకు సంబంధిన పుస్తకాలు ప్రదర్శించారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమ నాయకులు అయ్య%శీ%కి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు తాళ్ళపాలెం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, అనకాపల్లి జిల్లా హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లంగల రమేష్, జనసేన నాయకుడు కర్రి గోవింద పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. పాఠశాల విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాలలో చిత్రలేఖన పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో 80 మంది విద్యార్థులు పాల్గొనారు. ఈకార్యక్రమంలో గాయత్రి పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు పి.సాయిస్వాతి, జిల్లా పరిషత్ హై స్కూల్ డ్రాయింగ్ టీచర్ యం.హరినాథ్, అంబేద్కర్ గురుకుల పాఠశాల హిందీ ఉపాధ్యాయులు ఎన్. రాజ్య లక్ష్మి పాల్గొనారు. గ్రంథాలయాధికారి కె.జగన్నాథం అధ్యర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. నేడు 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటలకు క్విజ్ పోటీ నిర్వహిస్తామని గ్రంథాలయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

జడ్పీ హైస్కూల్‌లో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం

విశాలాంధ్ర - రోలుగుంట: రోలుగుంట జడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం "స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఎంపీడీవో నాగేశ్వరరావు, హెచ్ఎం శేషగిరిరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. తరువాత వారు విద్యార్థులకు సీజనల్ వ్యాధుల నివారణ, దోమల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం వంటి అంశాల ప్రాధాన్యం వివరించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సమష్టిగా పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. సమాజంలో పరిశుభ్రత పట్ల బాధ్యతాయుత దృక్పథం పెంపొందించుకోవాలని అధికారులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీ సిద్ధి వినాయక ,దత్తాత్రేయులు విగ్రహాలు ప్రతిష్ట

విశాలాంధ్ర-యస్.రాయవరం :రేవుపోలవరం గ్రామంలో శిరిడి సాయి బాబా ఆలయంలో నూతనంగా శ్రీ సిద్ధి వినాయక దత్తాత్రేయుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు .వేదమంత్రాలతో రెండు ఆలయాలలో విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. నిర్మాణ దాతలు గుడివాడ గ్రామానికి చెందిన మందపాటి సత్యనారాయణ రాజు(సాయిరాజు) రమాదేవి దంపతులు చేత ప్రత్యేక పూజలు చేయించి ప్రతిష్ట జరిపించారు .ఈకార్యక్రమంలో ఆలయం పూజారి సాయిరాం, కృష్ణమూర్తి రాజు, శిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

18న సామూహిక మహాన్యాస. పూర్వ ఏకాదశ రుద్రాభిషేకం పూజలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ, సాయి నగర్ కాలనీ ఇరువాడ జంక్షన్ వద్ద వేంచేసియున్న శ్రీ శివ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 18వ తేదీ కార్తీక బహుళ త్రయోదశి తత్కాల ప్రతుర్దశి మంగళవారం మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాంజనేయ స్వామి ఆలయంలో సాయంకాలం. నాలుగు గంటల 30 నిమిషాలకు. ద్వాదశ పార్థివ .12. లింగములకు సామూహిక మహాన్యాస. పూర్వ ఏకాదశ రుద్రాభిషేకం జరుపబడునని ఆలయ ధర్మకర్త మైచర్ల అప్పలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రుద్రాభిషేకం పూజలు వేద పండితులు కొలచిన కనక కామేశ్వర కుమారు శర్మ పంతులు చేతుల మీదగా ఈ మహా కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులందరూ ఈ శివాంజనేయ స్వామి ఆలయంలో. మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొంటారని శివాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త మైచర్ల అప్పలరాజు తెలియజేసారు.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా తెలియజేయవలసిందిగా. ఆలయ ధర్మకర్త గారు కోరుచున్నాం.

పలు గ్రామాల్లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండలంలోని పలు గ్రామాల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం మండల కేంద్రం ఎస్ .రాయవరం, సైతారు పేట గ్రామాలలో ఎంపీడీవో పి. మీనా కుమారి చిన్నగుమ్ములూరు ,రామయ్యపట్నం ,పెట్టుగోళ్లపల్లి గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ పరిశుభ్రత పై ర్యాలీ లు చేశారు. మన గ్రామాల మనం శుభ్రం చేసుకోవడంతో పాటు ఇంటి పరిసరాలు కూడా శుభ్రంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్త మల్లా కోటేశ్వరావు ఆధ్వర్యంలో

ఘనంగా శ్రీ షిర్డి సాయిబాబా 15వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అరిపాక(చెరుకు కాటా వద్ద) వేంచేసియున్న గణపతి మారుతి ఉత్త్రాత్రేయ సహిత శ్రీ షిర్డి సాయిబాబా 15వ వార్షికోత్సవ తీర్ధ మహోత్సవం ఆలయ ధర్మకర్త మల్లా కోటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుండి స్వామికి ధూప, దీప,నైవేద్యాలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, బిజెపి సీనియర్ నేత చొక్కాకుల వెంకటరావు, ఎంపిటిసి చొక్కాలు గోవింద్, నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి కుమారుడు గండి వంశీదీప్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు ఆర్థిక సహాయంతో మహిళా కోలాట పోటీలు ను మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రారంభించారు. ఈ ఇన్ మహిళా కోలాటం పోటీలో 17 టీంలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కోలాటం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆలయ ధర్మకర్త మళ్ళా కోటేశ్వరావు, మల్లా బాలాజీ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి దీపోత్సవ కార్యక్రమం, స్వామి వారి హారతి, బాబాఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భోకం సూర్యకుమారి రామునాయుడు, నియోజవర్గ వైసిపి నాయకులు గండి రవికుమార్, వైసీపీ నేతలు కొటాన రాము, పాలిశెట్టి సురేష్ రాజ్, కర్రి బాబు, సబ్బవరపు నారాయణమూర్తి, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, టిడిపి నేతలు వి రమేష్ రాజు, ఆదారి నాగరాజు, రాపేటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కొత్తపల్లి నరసింహమూర్తి, బి. నరసింహమూర్తి, ఎన్. పీ. రాజు, బండారు

శత చండీయాగ రాట మహోత్సవం ..

విశాలాంధ్ర-అనకాపల్లి: శ్రీ శివ పంచాయతన సహిత శత చండీయాగ రాట మహోత్సవం రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటి శ్రీరామచార్యులు నేతృత్వంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు రేజేటి చక్రవర్తి ఆలోచనల రూపంగా విశ్వశాంతి ఆకాంక్షిస్తూ ఈ నెల 29 శనివారం నుండి డిసెంబర్ 8 సోమవారం వరకు జరిపే శత చండీ యాగ మహోత్సవం రాట ముహూర్తంతో నేటి నుండి యాగ పనులకు రేజేటి కన్నబాబు, చక్రవర్తి, మారుతి సోదరులు శ్రీకారం చుట్టారు. ముందుగా రామాచార్యులు సారథ్యంలో విశ్వసేన పూజ తో మొదలైన, పూజా కార్యక్రమాలు అనంతరం యాగశాలకు కావలసిన 16 రాటలను మహిళలు సంయుక్త కాలేజీ ప్రాంగణానికి తీసుకువెళ్లి పసుపు కుంకుమలు దిద్ది అలంకరించగా రామాచార్యుల పూజా కార్యక్రమంతో రాట ముహూర్తం గావించారు. సంయుక్త విద్యా సంస్థల అధినేత దొడ్డి గోవిందరావు, దొడ్డి మహేష్, దొడ్డి రవి ఓబులరెడ్డి తిమ్మ పాత్రుని వాసు తదితరులు తొలిరాటను వేశారు. ఈ సందర్భంగా రామాచార్యులు మాట్లాడుతూ రానున్న కాలం ప్రకృతి వైపరీత్యాలు, ప్రస్తుత కాలమాన ప్రకారం పరిస్థితులు అసలు బాగోలేవన్నారు. ఇది కేవలం రాష్ట్రానికి దేశానికి సంబంధించింది కాదని ప్రపంచమే ఇబ్బంది పడే పరిస్థితులు గోచరిస్తున్నాయన్నారు. ఈ మాట తాను చెప్పటం లేదని జ్యోతిష్య గ్రంథాలు తెలుపుతున్నా యన్నారు. జరగబోయే మంచినైనా చెడునైన మనము ఏమీ చేయలేమని కానీ ఎండకు సేద తీరడానికి గొడుగు వేసుకున్నట్లే కొంత ప్రజా సంక్షేమానికి ఉపశాంతి కలగడానికి మన వంతు ప్రయత్నం గా చక్రవర్తి ఈ యాగాన్ని తలచడం దానికి మీరంతా కలిసి ముందుకు రావడం ఆనందించ వలసిన విషయం అన్నారు. విశ్వశాంతిని కోరి చేసే ఈ శత చండీయాగ మహోత్సవం దిగ్విజయంగా ఆ శ్రీ వేంకటేశ్వరుని కరుణ కటాక్ష వీక్షణాలతో పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో బుచ్చిరాజు, మంగారపు సూరిబాబు, ఆకుల వెంకట అప్పారావు, చలమాజీ, ప్రసాద్, ఓబుల రెడ్డి సతీమణి లక్ష్మి, మంగారపు రమణాజీ,కళావతి,భవాని యల్లపు శ్రీవాణి, మాలతి, కోడూరు పాపాయి,జి. సత్య,రాజి కనకల గౌరీ,మణి, మంగావతి, గౌరీ భక్తబృందం పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి...

పట్టుబడితే రూ.1035 జరిమానా -సీఐ అల్లు స్వామి నాయుడు

విశాలాంధ్ర-కశింకోట: సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని స్థానిక సీఐ అల్లు స్వామి నాయుడు అన్నారు. శనివారం జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాలమేరకు కశింకోట జాతీయ రహదారిపై హెల్మెట్ ధరించని వాహన దారులకు ఫైన్ వేసారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై గోల్డెన్ అవర్స్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులు తెలుసుకోవాలన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, గతంలో హెల్మెట్ లేకుండా పట్టు బడినా కౌన్సెలింగ్ చేసి పంపే వాళ్ళమీ అన్ని. కానీ పరిస్థితిలో మార్పు కానరాక పోవడంతో జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాలమేరకు తనిఖీలు ముమ్మరం చేసి రూ.1035 జరిమానా విధిస్తున్నామన్నారు. ప్రతి రోజూ మండల పరిధిలో హెల్మెట్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ కేసులు రాస్తున్నామన్నారు. పట్టుబడితే రూ.1035 జరిమానా తప్పదని హెచ్చరించారు.

50 లక్షల వ్యయంతో రెండు షెడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో నక్కపల్లి వారపు సంతలో రాష్ట్ర హోం మంత్రి అనిత ఆదేశాల మేరకు స్థానిక హెట్రో, డెక్కన్ పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో 50 లక్షల వ్యయంతో 60 షాపులకు రెండు షెడ్లు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గింజలా లక్ష్మణరావు పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి వైస్ ఎంపీపీ వీసం నానాజీ తదితరులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి చంద్రకళ, శేషగిరి, సత్యనారాయణ, భాస్కర్ రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత, ఎంపీపీ పాఠశాల విద్యార్థులతో పాటు అక్షర పబ్లిక్ స్కూల్, ప్రశాంతి స్కూల్ విద్యార్థులు, అమరావతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళా సాధికారతకు బ్రాండిక్స్ ఆదర్శం

ఉద్యోగినుల చిరునవ్వులే యాజమాన్యం శ్రద్ధకు నిదర్శనం
కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
టారిఫ్‌ల సమస్యలపై వివరించిన దొరస్వామి
పరిష్కారానికి కేంద్ర మంత్రి హామీ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి ముఖంపై కనిపించిన చిరునవ్వులో వారి కుటుంబాలు , పిల్లల సంక్షేమం పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ , సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు . భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల పురోగతికి బ్రాండిక్స్ వంటి పరిశ్రమలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు . కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత , రాష్ట్ర గనులు %ఏ% భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ , జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ , ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , ఉన్నతాధికారులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీని సందర్శించారు .వస్త్ర పరిశ్రమలలో దుస్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు .తయారైన దుస్తులు ఏఏ దేశాలకు ఎగుమతి అవుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు . కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు . బ్రాండిక్స్ సంస్థ కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు , అలాగే చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు . సందర్భంగా, బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి సంస్థ కార్యకలాపాలను మంత్రికి వివరించారు. గ్రామీణ మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, వస్త్రాల తయారీ , ఎగుమతి విధానాలు , ఉద్యోగులకు అందిస్తున్న సౌకర్యాలు , సేవా కార్యక్రమాలను గురించి వివరించారు . కేవలం ఏడో తరగతి వరకు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన సుమారు 20,000 మందికి పైగా మహిళలకు శిక్షణ ఇచ్చి , ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వాతావరణంలో ఉపాధి కల్పించినట్లు తెలిపారు . బ్రాండిక్స్ పనితీరును ప్రశంశలతో ముంచెత్తిన కేంద్ర మంత్రి బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి మోహంలో కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. ఈ పరిశ్రమల్లో ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఉన్నాయని అభినందించారు. వేలాది మంది ఉద్యోగులకు భోజన వసతి, వందలాది కెమెరాలు, సెక్యూరిటీతో కూడిన అత్యున్నత భద్రతా వ్యవస్థను పర్యవేక్షించడం కూడా ఆదర్శనీయమని అభినందించారు . బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి తమ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు విన్నవించారు . రాష్ట్రంలోనే అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ అయిన బ్రాండిక్స్ ఇండియా, తమ ఎగుమతుల్లో 80 శాతం అమెరికా పైనే ఆధారపడి వుండటం తో, ఈ టారిఫ్‌ల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు దొరస్వామి తెలిపారు . వర్క్ ఆర్డర్‌లు లేకపోవడం వల్ల నష్టాలు తలెత్తుతు న్నప్పటికీ , ఉద్యో గులను తొలగించ కుండానే సంస్థను నిర్వహిస్తున్నామని, అయితే కొన్ని సందర్భాలలో ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు . విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని దొరస్వామి తెలిపారు . ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ ఉన్నతాధికార్లు , బ్రాండిక్స్ ఇండియా జనరల్ మేనేజర్లు , అన్ని యూనిట్ల హెచ్.ఆర్ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థులు సృజనాత్మకత దృక్పథాన్ని కలిగి ఉండాలి

- శ్రీ ప్రకాష్ విద్యార్థులతో ఢిల్లీ ఐఐటి ప్రొఫెసర్ పి.ఎం.వి. సుబ్బారావు

విశాలాంధ్ర-పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలను ఢిల్లీ ఐఐటి ప్రొఫెసర్ పి.ఎం.వి. సుబ్బారావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతో కూడిన దృక్పథం కలిగి ఉండాలని, తెలుసుకోవాలనే ఉత్సుకత, నేర్చుకోవాలనే ఆసక్తి సమాజంలో ఉన్నత వ్యక్తులుగా ఎదగడానికి కావలసిన సాధనాలని తెలిపారు. చదువుకొనే వయస్సులోనే జిజ్ఞాస, విశ్లేషణాత్మక దృష్టి కలిగి ఉండాలని, ఆసక్తి తోనే ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, ఆవిష్కరణ అద్భుతాలకు దారి తీస్తుందని అన్నారు. విద్యార్థులు పరిశీలనాత్మక దృక్పథాన్ని కూడా పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు నేటి పోటీ యుగంలో సంపూర్ణ విద్యా జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఆసక్తితో పాటుగా శాస్త్రీయ, ప్రాథమిక అంశాల పట్ల స్పష్టత, పఠన విశ్లేషణ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కంటిపూడి నరేంద్రబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలపాలెం లో స్వచ్ఛత హిసేవ...

విశాలాంధ్ర-కశింకోట: మండలంలోని చింతలపాలెం గ్రామంలో మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రామకృష్ణ(రాంకీ). మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు సూచనల మేరకు చింతలపాలెం గ్రామంలో స్వభావ్ హిసేవ. స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీధులను శుభ్రం చేస్తూ స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు పారిశుధ్యం పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ,గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు, మండల తెలుగు రైతు ఆర్గనైజర్ కోన రమణ, తెరపల్లి శ్రీను ,జనసేన నాయకులు మరొక రెడ్డి గిరిబాబు ,కోన సత్తిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిమంతుల గణేష్ , తిర్రి నాగేష్ , తిర్రి సురేష్ ,బుదిరెడ్డి బాబురావు ,జగత మా లినాయుడు ,కుంచగి సీత సెక్రెటరీ హేమలత. రేవతి. బాను, వీఆర్పీ బుదిరెడ్డి లక్ష్మి మరియు కూటమి నాయకులు గ్రామ ప్రజలు మహిళలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పలు గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో పలు వీధులు తిరుగుతూ పారిశుధ్యంమెరుగుకు చర్యలు తీసుకున్నారు. పాయకరావుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో పి.విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కే. డేవిడ్, శ్రీరాంపురంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ నిరోధించాలని, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత సాధించాలని కోరారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి యడ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ పుస్తక ప్రదర్శనను సర్పంచ్ యడ్ల కళావతి, దంగేటి సూర్యారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు గ్రంథాలయంలో మంచి పుస్తకాలు చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సర్పంచ్ అనాన్రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.నాయుడు, వార్డు మెంబర్ సయ్యపురెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అనధికారిక పార్కింగ్ వాహనాలకు జరిమానా

ట్రాఫిక్ సీఐ వెంకటరమణ

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలోని రైల్వే స్టేషన్, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనధికారికంగా ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్న విషయం తెలుసుకొని సదరు వాహనాలకు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ ఎం .వెంకటనారాయణ తెలిపారు. సిఐ ఆధ్వర్యంలో ఎస్సై డి .శేఖర్ ప్రత్యేకమైన తనిఖీలు నిర్వహించి 31 వాహనాలకు 1535 రూపాయల చొప్పున రూ.20085 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్

గొప్పురులో బిర్సాముండా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల మండలం శంకరం పంచాయతీలో నాన్ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీలకు జల్ జమీన్ జంగిల్‌పై పూర్తి అధికారాలు కోసం ఆదివాసులంతా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి పిలుపునిచ్చారు. శంకరం పంచాయతీ గొప్పురు వద్ద బిర్సాముండా 150వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన కొత్తవలస, వెలగలపాడు, గొప్పురు, తాడివలస, రాజంపేట, రాయిపాలెం, మామిడిపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కొత్తవలస, తాడివలస, మామిడిపాలెం మూడు గెడ్డలపై బ్రిడ్జిలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఏడు గ్రామాలకు చెందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు రోడ్లు వేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకరం పంచాయతీ సర్పంచ్ సోలం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.భవాని, సోలం చంద్రశేఖర్, గిన్నెపల్లి సన్యాసమ్మ, గిన్నెపల్లి మహేష్, సోలం అప్పన్న అధిక సంఖ్యలో గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు: ఎంఈఓ

విశాలాంధ్ర-సబ్బవరం: పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని ఎంఈఓ- 1 ఎస్.లక్ష్మణరావు అన్నారు.మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో 58 వ వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే మంచి విజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో పుస్తకాలు చదివే అలవాటు తగ్గుముఖం పడుతోంది. అయితే ప్రతిరోజూ కేవలం ఒక గంట పుస్తక పఠనం వలన జ్ఞాపకశక్తి, ఆలోచనా శక్తి, నిద్ర కూడా మెరుగుపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి వి.శిరీష, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పిపి సిహెచ్ వరప్రసాద్, బ్రిడ్జి బైన్స్ స్కూల్ టీచర్ విజయ ప్రియ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-కోటవురట్ల: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తహసిల్దార్ తిరుమలబాబు అన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ఉన్న తుప్పలు, చెత్తాచెదారాన్ని సిబ్బంది తొలగించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. వివిధ పంచాయతీ కార్యాలయం వద్ద, పలు గ్రామాల్లో గల వీధులను శుభ్రపరిచారు. ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కార్యాలయాల వద్ద అయ్యా సిబ్బంది పరిసరాలను శుభ్రపరచి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ చిన్ని బాబు, వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ, అంగనవాడి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అభ్యుదయం సైకిల్ యాత్రకు ప్రజల స్పందన

విశాలాంధ్ర-రోలుగుంట: జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంతో నిర్వహిస్తున్న అభ్యుదయం సైకిల్ యాత్ర శనివారం రోలుగుంట మండలంలో ప్రజల్లో విశేష స్పందనను రాబట్టింది. రోలుగుంట ప్రభుత్వాసుపత్రి వద్ద నుంచి సీఐ జి.కోటేశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావు ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోలుగుంట, భోగాపురం, కొత్తకోట మార్గంలో సాగిన ర్యాలీలో పాంప్లెట్‌ల పంపిణీ, గ్రామస్థులు, విద్యార్థులతో అవగాహన ఇంటరాక్షన్ నిర్వహించారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలపై వివరణ ఇచ్చి నినాదాలు, మొబైల్, వీల్ యూనిట్ల ద్వారా సందేశాల ప్రసారం చేశారు. రోలుగుంట జంక్షన్ వద్ద ప్రజలతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి, అక్కడి నుంచి అధికారులు స్వయంగా సైకిళ్లపై సవారీ చేస్తూ అవగాహన సందేశాలను అందించారు.

మత్స్యకారుల సమస్యలపై జాతీయ మత్స్యకార సంఘం వర్కింగ్ చైర్మన్ కు వినతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మత్స్యకార సంఘం వర్కింగ్ చైర్మన్ ప్రభాకరన్ కు వినతి పత్రం అందజేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు తెలిపారు. నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా రాజయ్యపేట మత్స్యకారులు తున్న ఆందోళన విషయాన్ని ఆయన తీసుకెళ్లినట్లు తెలిపారు. దీక్ష శిబిరాన్ని సందర్శిస్తానని, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారని అన్నారు. రాజయ్యపేట మత్స్యకారుల సమస్య పరిష్కారానికి జాతీయ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఒక కమిటీని రూపొందించాలని ప్రభాకరన్ ఆదేశించినట్లు అప్పలరాజు తెలిపారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం: స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎల్ వి రమణ గ్రంథాలయంలో గల ముఖ్యమైన పుస్తకాలను ప్రదర్శించి , వాటిని విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు . విద్యార్థులు పుస్తకాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి గ్రంథాలయాలు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. విద్యార్థులు గ్రంథాలయాని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు వై బంగారరాజు , పాఠకులు నరేంద్ర , శివకృష్ణ , హరి తదితరులు పాల్గొన్నారు .

గ్రంధాలయం లో సభ్యత్వ సేకరణ

విశాలాంధ్ర -నర్సీపట్నం: శాఖ గ్రంథాలయం లో శనివారం సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 3.00 గంటలకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు, “ 8,9,10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యత ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను ప్రతి సంవత్సరం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పై హర్షం

బిజెపి సీనియర్ నాయకులు సామ్రాట్ కుమార్

విశాలాంధ్ర-సబ్బవరం: బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ సీనియర్ నాయకులు గొటివాడ సామ్రాట్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయంతో దేశ ప్రజలు మరోసారి అభివృద్ధి, మంచి పాలన మరియు పారదర్శక నాయకత్వానికి మద్దతు తెలిపినట్లు స్పష్టమైందని తెలిపారు. బీహార్ విజయం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ప్రజలు పెట్టిన విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలనుంచి విస్తృతమైన ఆదరణ పొందుతున్నట్టు ఈ ఫలితాలు చూపిస్తున్నాయని అన్నారు.అలాగే బీహార్ ప్రజలకు, అక్కడి బీజేపీ నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ విజయోత్సాహంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీజేపీ బలపడే దిశగా మరింత కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేస్తూ బీహార్ విజయం పార్టీకి నూతన ఉత్సాహాన్ని తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు.

యువత ప్రభుత్వ పథకాలను అందుపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-కోటవురట్ల: ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న యువకులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందుపుచ్చుకొని అభివృద్ధి బాటలో నడవాలని సిఫా సంస్థ డైరెక్టర్ డాక్టర్ సశిప్రభ అన్నారు. శనివారం కోటవురట్లలో ఉన్న సిఫా సంస్థ కార్యాలయంలో అల్లూరి జిల్లా చింతపల్లి, కొయ్యూరు మండలాలకు చెందిన యువత యువకులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అమలు తీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సశిప్రభ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న యువతి యువకులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకోవడంలో వెనకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను యువత తెలుసుకొని వాటికి అనుగుణంగా ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఐటీడీఏ ద్వారా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ వాటిని సరైన రీతిలో యువత వినియోగించుకోలేకపోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరు పొందేలా యువత కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి బూకా దాసు, సచివాలయం సిబ్బంది గోవిందు, శ్రీను, మణి, సిఫా సంస్థ సిబ్బంది త్రిమూర్తులు, శ్రీనివాస్, మత్స్యరాజు, బాలరాజు పలువురు యువతపాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్, చెస్ పోటీలు

విశాలాంధ్ర-పాయకరావుపేట : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శనివారం స్థానిక శాఖ గ్రంథాల యంలో విద్యార్థులకు క్విజ్, చెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ..

తుక్కు దుకాణంలో వ్యర్థ రసాయనాలు అగ్నికి ఆహుతి

విశాలాంధ్ర-పరవాడ : తుక్కు దుకాణంలో ఫార్మా వ్యర్థ రసాయనాలు మరోసారి భగ్గు మన్నాయి. పరవాడ ఫార్మాసిటీ పరిసరాలలో తుక్కు దుకాణాలు విచ్చలవిడిగా ఏర్పడ్డాయి. అధికారుల సహకారంతో ఫార్మా వ్యర్థ రసాయనాలు కంటైనర్ లను తుక్కు దుకాణాల ముసుగులో నిల్వ ఉంచుతున్నారు. వ్యర్థ రసాయనాలు భూమిలోకి ఇంకి కొంతమేర వ్యాపించడంతో అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. తుక్కు దుకాణాల సమీపంలో నిప్పు పుడితే పెను ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పరవాడ మండల పరిధిలో ఎంఎస్ ఎంఈ పార్కులో గతంలో అనేకసార్లు అగ్ని ప్రమాదాలు సంభవించాయి. వీటిపై పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ కాలుష్య కారకాలు ఎక్కడ కానరాలేదని పిసిబి అధికారులు సమాధానమివ్వడం చూస్తే ఆందోళన కలగక మానదు. శనివారం మధ్యాహ్నం లంకెలపాలెం గొల్లపేట ప్రాంతంలోని స్క్రాప్ దుకాణంలో మంటలు ఎగిసిపడుతున్నాయి. వ్యర్థ రసాయనాలు దహనం కారణంగా దట్టమైన కాలుష్య పొగలు వ్యాపించాయి. ఈ దట్టమైన పొగలు కాలుష్య కారకాలను పర్యావరణంలోకి విడుదల చేస్తున్నాయి. ఇంత జరిగిన పిసిబి అధికారులు కనీసం స్పందించకపోవడం ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తుంది. పరవాడ అనకాపల్లి అగ్నిమాపక దళాలు గంటల కొలది శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ కాలుష్యం మేఘాలు కమ్మేయడంతో ప్రజలు ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇనుప తుక్కు నిల్వ కేంద్రాలకు కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని ఇటీవల జిల్లా కలెక్టర్ ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాటలు బేఖాతర్ చేస్తూ ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు రాజకీయ సిఫార్సులతో విద్యుత్ సరఫరా చేస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కూడా అగ్ని ప్రమాదాలకు కారణం అవుతుంది. జనవాసాల మధ్య తుక్కు దుకాణాలు ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాలతో ప్రజల్ని భయ ఆందోళనలకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

భూ సమస్యల పరిష్కారం పై మండల కమిటీ సమావేశం

విశాలాంధ్ర - యస్.రాయ వరం: పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన భూ సమస్యల పరిష్కారానికి మండల కమిటీ సమా వేశం నిర్వహించారు. వచ్చిన ఫిర్యాదుదారులతో ఇరువర్గాల తో మాట్లాడి పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి ,తహసిల్దార్ జె. రమేష్ బాబు ఎస్సై ఏ .విభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

NARSIPATNAM MUNICIPALITY
TENDER NOTICE

ROC No. 448/2020/E1 Dated: 15-11-2025

Sl.No.	Grant Name and No. of Works	Tender Calling	Total Value	Download Starting Date & Time	Download Starting Date & Time
1.	4 Works (15th FC Grant	1st Call	Rs. 31.02 Lakhs	15-11-2025 by 06:00 PM	29-11-2025 by 04:30 PM
2.	02 Works (VMRDA Grant	1st Call	Rs. 59.00 Lakhs	15-11-2025 by 06:00 PM	29-11-2025 by 04:30 PM
3.	01 Work (General Fund)	1st Call	Rs. 4.00 Lakhs	15-11-2025 by 06:00 PM	29-11-2025 by 04:30 PM

For detaila logon to https:// tender.apeprocurement.gov.in/ Contact ph. No. 9494189575, 7702495544.

Sd/- J.Surendera
Commissioner
Narsipatnam Muncipality.